సంపుటి : 18
సంచిక : 161
Vol : 18
Issue : 161

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 22 ఆగస్టు 2026
Warangal, Saturday 22 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts


## నగరానికి రవాణా ఊపు

- విస్తరిస్తున్న ఆర్టీసీ వలయం
- టెర్మినల్లతో కొత్త ఊపిరి
- స్థలాల కోసం చూస్తున్న ఆర్టీసీ అధికారులు
- కొత్తగా మరో రెండు డిపోలు ప్లాన్ చేసిన ఆర్టీసీ

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం విస్తరిస్తోంది.. శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. నగరంలో మెరుగైన ప్రజా రవాణా అందించేందుకు ఆర్టీసీ ప్లాన్ చేసింది.. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెంచడంతో పాటుగా ఆ రద్దీకి తగిన విధంగా అవసరమైన కొత్త బస్‌డిపోలు, టెర్మినళ్లు నిర్మిస్తోంది. నగరంలో ఆర్టీసీ ఇప్పటికే కొన్ని డిపోలు, టెర్మినళ్ల నిర్మాణానికి అడుగులు వేసింది.. గాజులరామారం, బహదూర్‌గూడలో బస్ టెర్మినళ్ల ఏర్పాటు చేయబోతోంది. ఈ రెండిటితో పాటు తాజాగా మరో బస్ టెర్మినల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మరికొన్ని బస్సు డిపోల ఏర్పాటు (మిగతా 2లో...)





- సీఎం విదేశీ పర్యటన ముగిసాక కొండా ఇష్యూపై ఫోకస్
- గతంలోనూ పలు వివాదాల్లో మంత్రి సురేఖ
- ఈసారి నేరుగా సీఎంనే టార్గెట్ చేసిన మంత్రి కుమార్తె సుస్మిత

# హైకమాండ్ సీరియస్!

## మంత్రి సురేఖపై ఈసారి చర్యలు తప్పవా?

**పీపుల్స్‌డైరీ–పొలిటికల్ బ్యూరో :** తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా వివాదం సంచలనంగా మారింది. గత కొంత కాలంగా కొండా వైఖరి పార్టీకి సమస్యగా మారుతోంది. జిల్లాలోని సొంత పార్టీ నేతలే కొండా పైన వరుస ఫిర్యాదులు చేస్తు న్నారు. మంత్రిగా ఉన్న కొండా సురేఖ గతంలో.... ఇప్పుడు కుమార్తె సుస్మిత వరకు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి.. పార్టీకి సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. దీంతో సీఎం రేవంత్ గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈసారి ఎలాగైనా కొండా కుటుంబంపై చర్యలు తప్పవనే చర్చ జరుగుతోంది. అటు ఏఐసీసీ సైతం వీరిపై చర్యలకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. కొండా వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో.. రేవంత్ ప్రభుత్వంలో వివాదాస్పదంగా మారుతున్నాయి. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు సమాచారం. నేరుగా సీఎం రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యమని.. నోటీసులకే పరిమితం కాకూడదని డిసైడ్ అయ్యారు. నోటీసులకు కొండా సురేఖ వివరణ ఇచ్చారు.

తన కుమార్తె వ్యాఖ్యలతో తాను ఏకీభవించటం లేదని.. తన కుమార్తె చేసిన వ్యక్తిగత (మిగతా 2లో...)



## రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు

- సీఎం టూర్‌కు అనుమతి ఇవ్వని కేంద్రం
- ఈ నెల 23న హైదరాబాద్ రానున్న సీఎం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యట రద్దైంది.. కేంద్రం సీఎం అమెరికా పర్యటనకి అనుమతి నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ సీఎంవో రేవంత్ బ్రిటన్, అమెరికా దేశాల్లో ఈనెల 20 నుంచి 29 వరకు పర్యటించేందుకు అనుమతి ఇవ్వాలని లేఖ రాసింది. కానీ కేంద్ర విదేశాంగ శాఖ లండన్ పర్యటనకు అనుమతించింది.. దీంతో రేవంత్ లండన్ వెళ్లారు. ఆదివారం రోజు లండన్ నుంచి అమెరికాలోని బోస్టన్ వెళ్లేందుకు ప్లాన్ చేయగా.. కేంద్రం అనుమతి నిరాకరించింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను రద్దు చేసుకున్నారు.. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఆయన.. శనివారం లండన్‌లో పర్యటిస్తారు. అనంతరం లండన్ పర్యటన ముగించుకుని ఈ నెల 23న హైదరాబాద్ తిరిగి రానున్నారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రం తన పర్యటనకు అనుమతులు (మిగతా 2లో...)

## గోల్కొండ ప్రాంతంలో అక్రమ తవ్వకాలు..

**బయటపడిన 400 ఏళ్లనాటి సొరంగం!**



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్, గోల్కొండ ప్రాంతంలో అక్రమ తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. గోల్కొండ 18 సీడీ ప్రాంతంలోని సుమారు 400 ఏళ్ల నాటి కుతుబ్‌షాహీ సమాధుల ప్రాంగణం, సమీపంలోని క్రీడా మైదానంలో తవ్వకాలు జరుపుతుండగా సొరంగాలు బయటపడటం పెద్ద సంచలనంగా మారింది. అయితే ఈ తవ్వకాల వెనుక అసలు కారణం ఏంటి? ఎవరు తవ్వకాలు చేశారు? అక్కడ బయటపడిన సొరంగం ఎక్కడికి వెళ్తుంది? అన్న ప్రశ్నలు ఆసక్తి రేపుతున్నాయి. ఈ తవ్వకాల విషయం వెలుగులోకి రావడంతో (మిగతా 2లో...)

## కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలి



- కూతురు చేసిన వ్యాఖ్యలను ఖండించరా..?
- పార్టీ నుంచి, కేబినెట్ నుంచి తొలగించాలి
- సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేల డిమాండ్

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖపై ఉందంటూ పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఏకంగా 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా మీడియా సమావేశం నిర్వహించి.. కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎల్పీలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ (మిగతా 2లో...)



## సిమ్ కార్డు నిబంధనల్లో మార్పు

- ఈనెల 24 నుంచి కొత్త రూల్స్
- రూపొందించిన కొత్త మార్గదర్శకాలు
- అమలులోకి కఠిన నిబంధనలు

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశంలో మొబైల్ కనెక్షన్ల జారీలో నూతన నిబంధనలు అమలులోకి రానున్నాయి. ఈ నెల 24వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా వీటిని అమల్లోకి తీసుకుని రాబోతోంది కేంద్ర ప్రభుత్వం. దీనికి సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలు సైతం రూపొందించింది.. టెలికమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ. సిమ్ కార్డుల జారీ విషయంలో కఠిన నిర్ణయం తీసుకుంది. అంతే కఠినంగా ఈ నూతన నిబంధనలను అమలులోకి తేబోతోంది. మొబైల్ కనెక్షన్లు, సిమ్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఒక వ్యక్తి తన పేరు మీద నిర్ణీత పరిమితి కంటే ఎక్కువ మొబైల్ కనెక్షన్లు కలిగి ఉంటే, వారికి నూతనంగా మరో సిమ్ కార్డు జారీ చేయకూడదని కేంద్రం టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. అంటే.. పరిమితి మించిన వినియోగదారులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా నూతన సిమ్ అనేది ఇవ్వరు. వీటిని పూర్తిగా నిలిపివేయనున్నారు.

(మిగతా 2లో...)



## టేకులగూడెం క్వారీలో చక్రపాణి కుట్ర బట్టబయలు

- సొంత కారు అద్దాలు పగలగొట్టి డ్రామా..
- మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి అండతో బెదిరింపుల పర్వం...
- కాంగ్రెస్ నేతలపై తప్పుడు ప్రచారం

2లో

2వ పేజీలో..

## విధులు వదిలి విశ్రాంతి





- మేము సైతం తగ్గేదేలే అంటున్న అధికారులు
- ఇటీవల సిబ్బంది నిర్లక్ష్యంపై 'పీపుల్స్‌డైరీ'లో కథనం...
- తాజాగా ఏఎస్సై స్థాయి అధికారి నిర్లక్ష్యం బట్టబయలు
- వరంగల్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో ఏఎస్సై సెల్‌ఫోన్‌లో బిజీ...
- అదేటైంలో ఫ్రీ లెఫ్ట్‌లో ట్రాఫిక్ జాం
- పండుగ వేళ మహిళలు, పాదచారుల ఇక్కట్లు
- పట్టించుకోకుండా ఓ దుకాణంలో కూర్చుని టైంపాస్
- డ్యూటీకి వచ్చిరాగానే కొద్దిసేపటికే సేద తీరుతున్న వైనం
- ఇష్టారాజ్యంగా వరంగల్ ట్రాఫిక్ విధులు నిర్వహణ
- వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి సారించేనా...?

# విధులు వదిలి విశ్రాంతి..

పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్

- మేము సైతం తగ్గేదేలే అంటున్న అధికారులు
- ఇటీవల సిబ్బంది నిర్లక్ష్యంపై 'పీపుల్స్‌డైరీ'లో కథనం...
- తాజాగా ఏఎస్సై స్థాయి అధికారి నిర్లక్ష్యం బట్టబయలు
- వరంగల్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో విధులు ఏఎస్సై సెల్‌ఫోన్‌లో బిజీ...
- అదేటైంలో ఫ్రీ లెఫ్ట్‌లో ట్రాఫిక్ జాం
- పండుగ వేళ మహిళలు, పాదచారుల ఇక్కట్లు
- పట్టించుకోకుండా ఓ దుకాణంలో కూర్చుని టైంపాస్
- డ్యూటీకి వచ్చిరాగానే కొద్దిసేపటికే సేద తీరుతున్న వైనం
- ఇష్టారాజ్యంగా వరంగల్ ట్రాఫిక్ విధులు నిర్వహణ
- వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి సారించేనా...?



వరంగల్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ వాహనాల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొంది. ఇందుకు ట్రాఫిక్ అధికారులు చొరవ తీసుకుని నియంత్రించాల్సింది పోయి చోద్యం చూస్తున్నట్టు కానవస్తుంది. హోం గార్డు, కానిస్టేబుల్ ఇతర సిబ్బంది నిర్లక్ష్యంపై ఇటీవల పీపుల్స్‌డైరీ పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కానిస్టేబుళ్ల అనుకుంటే తాజాగా అధికారులు సైతం తగ్గేదేలే అన్నట్టుగా నిర్లక్ష్యం వహించడం పీపుల్స్‌డైరీ కంటపడింది. కిందిస్థాయి సిబ్బందిని చక్కబెట్టాల్సిన అధికారులు సైతం నిద్ర మత్తులో తూగుతున్నారు. గత రెండు రోజుల క్రితం 'పీపుల్స్ డైరీ'లో ప్రచురితమైన ట్రాఫికర్ కథనంతో కొంత సద్దు మనిగింది అనుకుంటే ప్రస్తుతం మేమేం తక్కువ అనుకున్నారో ఏమో కానీ ట్రాఫిక్ నియంత్రించాల్సింది పోయి పక్కన ఉన్న దుకాణాల్లో ఓ అధికారి సేద తీరుతూ మొబైల్ ఫోన్లలో మునుగుతున్నారు. ఇక వివరాల్లోకి వెళితే ఏఎస్సై స్థాయి అధికారి ట్రాఫిక్ విధుల్లో చేరి గంట కూడా కాకముందే సేద తీరుతూ 'పీపుల్స్ డైరీ' కెమెరాకు చిక్కారు. పండగ సమయం కావటం వలన ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉందంటూ ఫ్రీ లెఫ్ట్ సైతం వదలకుండా ఆటోలు, ట్రాఫిక్ కి ఇబ్బంది కలుగుతుంటే సెల్ ఫోన్ చూస్తూ నిమ్మకుండి పోయారు. ద్విచక్ర వాహనాలపై మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరించటంపై పలు విమర్శలకు దారి తీసింది. ఈ తతంగం అంతా కూడా వరంగల్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్‌లో అనునిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. పోలీస్ కమిషనర్ ఇలాంటి వారి పై దృష్టి సారించి చర్యలు తీసుకుంటే తప్ప వరంగల్ ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అయ్యేలా లేవని వాహనదారులు వేడుకుంటున్నారు. ఇక ఆటోలు సైతం అడ్డదిడ్డ పార్కింగులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# టేకులగూడెం క్వారీలో చక్రపాణి కుట్ర బట్టబయలు..

- సొంత కారు అద్దాలు పగలగొట్టి డ్రామా..
- మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి అండతో బెదిరింపుల పర్వం...
- కాంగ్రెస్ నేతలపై తప్పుడు ప్రచారం





సతీష్ రెడ్డి



చక్రపాణి

పీపుల్స్‌డైరీ-ములుగు : టేకులగూడెం ఇసుక క్వారీ వివాదంలో చక్రపాణి ఆడుతున్న డ్రామా బట్టబయలైంది. సొంత కారు అద్దాలను తానే పగలగొట్టుకుని ఎదుటివారిపై నింద వేస్తూ సానుభూతి పొందేందుకు యత్నిస్తున్నాడని క్వారీ నిర్వాహకులు సంచలన ఆరోపణలు చేశారు.

క్వారీ నిర్వాహకుల్లో ఒకరు మీడియాతో మాట్లాడుతూ చక్రపాణి మోసాలను బయటపెట్టారు. టేకులగూడెం క్వారీని రూ. 2 కోట్లకు కొన్నాం. రూ. 1.80 కోట్లు చేతిలో పెట్టాం. మిగిలిన రూ. 20 లక్షలు ఇస్తామని చెప్పినా వినకుండా కుట్రకు తెరలేపాడు అని మండిపడ్డారు. సొసైటీకి తెలియకుండా పోస్టాఫీస్ నుండి చెక్కు బుక్కు ఎత్తుకెళ్లాడు. అధ్యక్షురాలిని మాయమాటలతో గుప్పిట్లో పెట్టుకుని బ్లాంక్ చెక్కులపై సంతకాలు చేయించుకున్నాడు. కోటి రూపాయల బిల్లును సొసైటీకి రాకుండా నొక్కేయాలని చూశాడు. పీఓ అప్రమత్తమై చెక్కులు క్యాన్సిల్ చేయడంతో అతని కుట్ర బెడిసికొట్టింది. దీంతో కారు అద్దాలు తానే పగలగొట్టుకుని మాపై, కాంగ్రెస్ నేతలు పైడాకుల అశోక్, లచ్చు పటేల్ లపై బురద జల్లుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెనుక మాజీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి అండ ఉందనే ధైర్యంతో చక్రపాణి చెలరేగిపోతున్నాడు. సతీష్ రెడ్డి మావాడే మీరు క్వారీ ఎలా నడుపుతారో చూస్తాం అంటూ ప్రతిసారీ ఫోన్లో బెదిరిస్తున్నాడు. అతని అండ చూసుకునే ఈ దౌర్జన్యం అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇది పూర్తిగా వ్యక్తిగత లావాదేవీల వివాదమని, ఇందులో కాంగ్రెస్ నేతలకు ఎలాంటి సంబంధం లేదని, రాజకీయ లబ్ధి కోసం వారిని లాగడం సరికాదని హితవు పలికారు. నిన్న ఛానళ్లలో వీడియోలు చూసి తమ భాగస్వామి అంబర్‌పేట్ శంకర్ కుమారుడు రఘుతో కలిసి వచ్చి ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సిమ్ కార్డు నిబంధనల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తాజా టెలికాం నిబంధనల ప్రకారం.. దేశంలో ఒక పౌరుడు తన ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలపై గరిష్టంగా తొమ్మిది మొబైల్ కనెక్షన్లను మాత్రమే పొందేందుకు అనుమతి ఉంటుంది. జమ్మూ కాశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రత కారణాల రీత్యా ఈ పరిమితిని గరిష్టంగా ఆరు సిమ్ కార్డులుగా నిర్ణయించారు. ఆయా రాష్ట్రాల యూజర్లు ఆరుకు మించి ఎక్కువ సిమ్ కార్డులను పొందలేరు. వేర్వేరు టెలికాం కంపెనీల సిమ్ కార్డులను వాడుతున్నప్పటికీ కూడా మొత్తంగా ఉండాల్సిన కనెక్షన్ల సంఖ్య ఈ లిమిట్ దాటకూడదు. వినియోగదారులకు ఇప్పటికే వివిధ నెట్‌వర్క్ లలో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయనే విషయాన్ని రియల్ టైమ్ లో సరిపోల్చుకోవడానికి టెలికాం కంపెనీలన్నీ కూడా డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ సెంట్రలైజ్డ్ డిజిటల్ డేటాబేస్ ఆధారంగానే నూతన కనెక్షన్లు కోరేవారి అర్హతను ఆపరేటర్లు పరిశీలిస్తారు. ఇప్పటికే గరిష్ట పరిమితిని దాటిన వినియోగదారులు మరో సిమ్ కార్డును పొందకుండా అడ్డుకోవడానికి దేశంలోని ప్రైవేట్, ప్రభుత్వ రంగానికి చెందిన టెలికాం సంస్థలు తమ సాంకేతిక, వ్యవస్థాగత మౌలిక వసతులలో మార్పులు చేపట్టాయి.



# కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

విప్‌లు బల్మూరి వెంకట్, వేముల వీరేశం సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కొండా సురేఖ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై బహిరంగంగా విమర్శలు చేయడం క్రమశిక్షణా రాహిత్యమేనని వారు అభిప్రాయపడ్డారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పడం సరికాదని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. సొంత కుమార్తె ముఖ్యమంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పుడు తల్లి వాటిని బహిరంగంగా ఖండించాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే సీఎల్పీ, పీసీసీ, పార్టీ అంతర్గత సమావేశాల్లో చర్చించుకోవాలని సూచించారు.

బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న వ్యక్తులు పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేలా బహిరంగ వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీలో ఉంటూ ముఖ్యమంత్రి నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకించడం సరికాదని ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలిపారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. సీఎం, పార్టీపై విమర్శలు చేయడం ద్వారా సొంత పార్టీకి నష్టం కలిగించినట్లవుతుందని వ్యాఖ్యానించారు.

# కారు డిక్కీలో మహిళ మృతదేహం

- ఎల్కతుర్తి మండల కేంద్రంలో కలకలం
- మృతురాలు గోదావరిఖనికి చెందిన మానసగా గుర్తింపు...

**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** కారు డిక్కీలో మహిళ మృతదేహం కలకలం రేపింది. మహిళను అతికిరాతకంగా చంపి మూటకట్టి కారులో వదిలేశాడు ఓ ఉన్మాది. హత్యకు గురైన మూడు రోజుల తర్వాత ఆ మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ దారుణ సంఘటన కరీంనగర్-వరంగల్ మధ్య రహదారి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగింది. నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో గత మూడు రోజుల నుండి ఓ కారు పార్కింగ్ చేసి ఉంది.. గురువారం సాయంత్రం ఆ కారు నుండి దుర్వాసనతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ కారు నెంబర్ ఆధారంగా ఓనర్ ఎల్కతుర్తికి చెందిన సురేందర్ గా గుర్తించి అతన్ని వెంటనే పిలిపించారు.. ఈ క్రమంలో సురేందర్ కొద్దిరోజుల క్రితం ఇదే ప్రాంతానికి చెందిన ఒక సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ వినోద్ కు కారు అద్దెకు ఇచ్చినట్లుగా చెప్పాడు.. అతని వద్ద ఉన్న మరో తాళంతో కారు డిక్కీ ఓపెన్ చేయడంతో అంతా షాక్ అయ్యే సీన్ కనిపించింది. కారు డిక్కీలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఆమెను చంపి మూటకట్టి కారుతో సహా అక్కడ వదిలేశారు.. గ్రామ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టిన పోలీసులు.. మృతురాలు గోదావరిఖనికి చెందిన మానసగా గుర్తించారు.. ఈ హత్య కరీంనగర్ లో జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. వివాహిత ఎలా హత్యకు గురైంది..! ఎవరు చంపారు..! శవంతో 70 కి.మీ ట్రావెల్ చేసి కారును ఇక్కడికి తీసుకువచ్చి నిర్మాణ ప్రదేశంలో వదిలి వెళ్ళింది ఎవరు..! అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతుంది. మానసను కరీంనగర్‌లో హత్య చేసి, ఆపై మృతదేహాన్ని మూటకట్టి కార్ లో పెట్టారు. అక్కడే కార్ డిక్కీలో పెట్టి డిస్పోజ్ చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. మృతురాలి తల్లిదండ్రుల నుండి పిర్యాదు తీసుకుని పోలీసులు విచారస్తున్నారు. ఈ హత్య ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వినోద్ అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని అన్ని కోణాల్లో విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

# హైకమాండ్ సీరియస్!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం కాంగ్రెస్ పార్టీకి సమాచారం ఇచ్చారు. అదే విధంగా కొండా సురేఖ మాజీ ఓఎస్డీ పైనా కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడి చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో సుమంత్‌ను అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర స్థాయిలో అడ్డుకుని ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

కొద్ది రోజుల క్రితం సీఎం రేవంత్ మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ మాత్రం పాల్గొనలేదు. సీఎం పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. ఇలా, వరుస వివాదాలకు అవకాశం ఇచ్చే విధంగా వ్యవహరిస్తున్న వీరి పైన చర్యలు తీసుకోవాల్సిందే అని సీఎం రేవంత్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.

విదేశీ పర్యటన నుంచి వచ్చిన తరువాత హైకమాండ్ తో వీరి వ్యవహారం పైన చర్చించి.. కఠిన చర్యలు తీసుకుంటారని సమాచారం. ఇదే సమయంలో.. సురేఖ ఇచ్చిన వివరణ పైనా నాయకత్వం పరిశీలన చేస్తోంది. దీంతో.. ఇప్పుడు కొండా సురేఖ పైన తీసుకునే చర్యల పైనా పార్టీలో చర్చ సాగుతోంది.

# నగరానికి రవాణా ఊపు



(మొదటి పేజీ తరువాయి)

చేయబోతున్నారు. ప్రస్తుతం ఉప్పల్‌లోని నల్లచెరువు దగ్గర జిల్లా బస్సులు నిలుపుతున్నారు.. అక్కడ బస్సులు నిలపకుండా కొత్త టెర్మినల్ ప్లాన్ చేశారు. ఉప్పల్ వర్క్‌షాప్ ప్రాంతంలో టెర్మినల్ నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు.. ఆర్టీసీ త్వరలోనే అధికారికంగా ప్రకటన చేయనుంది. ఉప్పల్ బస్ టెర్మినల్‌తో పాటుగా ముషీరాబాద్, జవహర్‌నగర్‌లోనూ బస్సు డిపోలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ముషిరాబాద్‌లో ఉన్న 4.5 ఎకరాల స్థలంలో హైదరాబాద్-3 డిపోను, నాగారం రోడ్డులో 4.5 ఎకరాల్లో ఉన్న జవహర్‌నగర్ డిపోలు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అడుగులు వేస్తోంది.

రాణిగంజ్-2 డిపో గతంలో ఆయా కారణాలతో మూతపడగా.. ఇప్పుడు ఆ డిపోను పునరుద్ధరించి, ఆధునిక వసతులతో పునర్నిర్మించాలని నిర్ణయించారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి డిపోను ప్రారంభించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 26 డిపోలుండగా.. వీటి సంఖ్యను 31కి పెంచాలని ఆర్టీసీ టార్గెట్ పెట్టుకుంది. అందుకే నగర శివారు ప్రాంతాల్లో కొత్త డిపోల ఏర్పాటుకు తగిన స్థలాలపై ఫోకస్ పెట్టింది. డిపోలకు అవసరమైన, అనుకూలమైన స్థలాలను కేటాయించాలని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను ఆర్టీసీ అధికారులు కోరారు. మొత్తం మీద ఆర్టీసీ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు సిద్ధమైంది.. నగరంలో బస్సుల సంఖ్య పెంచడంతో పాటుగా కొత్తగా టెర్మినల్స్‌తో పాటు డిపోలు కూడా ఏర్పాటు చేయనుంది. త్వరలోనే కొత్త టెర్మినల్స్, డిపోలోపై అధికారిక ప్రకటన రానుంది.

# రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నిరాకరించిన మాత్రాన తెలంగాణ ప్రగతి ఆగదన్నారు. రాష్ట్ర శ్రేయస్సే తమ ప్రాధాన్యమని.. పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యమన్నారు. రాజకీయ కోణంలో తన పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిందని రేవంత్ అంటున్నారు. తెలంగాణకు అత్యుత్తమ విద్యా సంస్థల్ని తీసుకురావాలని అకున్నానని.. అందుకే అమెరికా పర్యటనకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నట్లు చెప్పుకొచ్చారు. తన విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు కూడా ఉపయోగపడుతుందని భావించానని.. రాజకీయాలకు అతీతంగా ఆలోచనలు చేస్తే బావుంటుందన్నారు. ముఖ్యమంత్రి బదులు తెలంగాణ ప్రభుత్వ అధికారుల బృందాన్ని అమెరికా పర్యటనకు పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఎంవోయూలు చేసుకోవాలని రేవంత్ అధికారులకు సూచించారు.

# గోల్కొండ ప్రాంతంలో అక్రమ తవ్వకాలు..

(మొదటి పేజీ తరువాయి)

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ స్పందించారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు ఆయన పురావస్తు శాఖ అధికారులను సంప్రదించి ఘటనపై సమాచారం అందించారు. తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. సొరంగం చూసి షాక్‌కు గురయ్యారు. అక్కడ ఏదైనా పురాతన నిర్మాణం ఉందా అనే అంశాలను పరిశీలించేందుకు అధికారులు శనివారం స్థలాన్ని తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.



ఈ వ్యవహారాన్ని హైదరాబాద్ కలెక్టర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ దృష్టికి కూడా ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 400 ఏళ్ల నాటి చారిత్రక ప్రాంతంలో తవ్వకాలు జరగడం, అందులో సొరంగం బయటపడటం ఇప్పుడు అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఈ సొరంగం ఎప్పటిది? దాని నిర్మాణం ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఉంది? గతంలో దీన్ని ఏదైనా ప్రయోజనం కోసం ఉపయోగించారా? తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? అన్నదానిపై ఏఎస్ఐ పరిశీలనతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలి




అదనపు కలెక్టర్ అశోక్ కుమార్..

**భూపాలపల్లి ఆగస్టు 21 పీపుల్స్ డైరీ..** వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి జిల్లాలో బ్యాంకింగ్ రంగం పనితీరు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యతా రంగాల వార్షిక రుణ లక్ష్యం రూ.2,599.49 కోట్లు కాగా, జూన్ త్రైమాసికం నాటికి రూ.451.73 కోట్లు, అంటే 17.38 శాతం సాధించారని స్పష్టంచేశారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.611.03 కోట్ల లక్ష్యానికి గాను రూ.261.51 కోట్లు, 42.80 శాతం రుణాలు అందించారని వివరించారు. వ్యవసాయ, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా గృహ రుణాల వంటి రంగాల్లో రుణాల మంజూరు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, ఈ రంగాల్లో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రతి నెలా పురోగతిని సమీక్షిం చుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందేలా బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు. డిపాజిట్లు సేకరిస్తూ రుణాల మంజూరులో వెనుకబడిన బ్యాంకులు పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌లలో రుణాల మంజూరు పురోగతి లేకపోవడంపై సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించి, తక్షణ కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పలిమేల, మొగుళ్లపల్లి, ఘన్‌పూర్ మండలాల్లో 10 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిరుపయోగంగా ఉన్న ఖాతాలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఆదేశించారు.

**పీఎం విశ్వకర్మ, పీఎం ఈజీపీ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి**

పీఎం విశ్వకర్మ పథకంలో దరఖాస్తుల తిరస్కరణ రేటు 38.2 శాతంగా ఉండటంపై అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆరా తీశారు. దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించాలని, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేసి పంపిణీ చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సంఘాలు, సూక్ష్మ పరిశ్రమలు, బలహీన వర్గాలకు రుణ సదుపాయాలను మరింత పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగరాజు, బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పొన్నం అన్న -పల్లె పల్లెలో ప్రజా పాలన

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే నేరుగా తెలుసుకుని, అధికారులతో సమీక్షిస్తూ అక్కడికక్కడే తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న -- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వీర్లగడ్డ తండా,మల్లారం, రసూల్‌పల్లి గ్రామాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రజలతో ముఖాముఖి మాట్లాడి,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు,అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీర్లగడ్డ తండా గ్రామంలో 239 మంది రైతులకు రూ.2.26 కోట్ల రుణమాఫీ, ఇద్దరు రైతు కుటుంబాలకు రూ. 10 లక్షల రైతుబీమా, 13 స్వయం సహాయక సంఘాలకు రూ. 3.75 లక్షల వడ్డీలేని రుణాలు అందాయని అధికారులు వివరించారు. 211 రేషన్ కార్డులు, 37 మందికి పెన్షన్లు, 141 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ (గృహజ్యోతి), 66 కుటుంబాలకు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ అందాయి. మూతపడిన ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వచ్చే విద్యాసంవత్సరం నాటికి పునఃప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మల్లారం గ్రామంలో 1,280 రేషన్ కార్డులు, 383 పెన్షన్లు, 13 ఇందిరమ్మ ఇళ్లు, 824 కుటుంబాలకు ఉచిత విద్యుత్, 943 కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ, 64 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 1,230 మంది రైతులకు రుణమాఫీ మరియు రైతు భరోసా అందింది. మల్లారంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. రసూల్‌పల్లి గ్రామంలో 332 మంది రైతులకు రూ. 2.31 కోట్ల రైతు భరోసా, 63 మందికి పెన్షన్లు, 6 మహిళా సంఘాలకు రూ. 31.20 లక్షల రుణాలు అందాయి. రసూల్‌పల్లి--వీర్లగడ్డ తండా మార్గంలో లో లెవెల్ బ్రిడ్జికి రూ. 2.54 కోట్లు, మరో బ్రిడ్జికి రూ. 1.65 కోట్లు, రసూల్‌పల్లి--మల్లారం రహదారికి రూ. 86 లక్షలు, గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలతో సహా రూ. 5 కోట్లకు పైగా నిధుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



**రైతులకు, ప్రజలకు మంత్రి సూచనలు:**

ఆగస్టు 31 వరకు పెన్షన్ దరఖాస్తులు: వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, తలసేమియా, హెచ్‌ఐవీ బాధితులు, అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ల కోసం ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలు ‌& ఆయిల్‌పామ్: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఆరుతడి, దీర్ఘకాలిక లాభాలనిచ్చే ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. సాగు చేపడుతున్న మల్లారం సర్పంచ్ గూడెల్లి కల్పన, వీర్లగడ్డ తండాకు చెందిన రైతు లావుడ్య మంగను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జల సంరక్షణ & సోలార్ విద్యుత్: 'జల సిరి' కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాలని, ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. 'పీఎం సూర్య ఘర్' పథకం ద్వారా ఇళ్లపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ భవనాల్లోనూ సోలార్ ప్రాజెక్టులు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను ప్రోత్సహించాలని, పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సాహం అందించాలన్నారు. హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ మంజూరైన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో వీర్లగడ్డ తండా సర్పంచ్ గూగులోతు పూర్ణిమ--రాజు, మల్లారం సర్పంచ్ గూడెల్లి కల్పన, రసూల్‌పల్లి సర్పంచ్ బోయిని మహేష్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన అలియాబాద్.. ప్లాస్టిక్ రహిత అలియాబాద్ లక్ష్యం

చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

**మేడ్చల్ ఆగస్టు 21( పీపుల్ డైరీ):-** పరిశుభ్రమైన అలియాబాద్, ప్లాస్టిక్ రహిత అలియాబాద్ లక్ష్యంగా మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థల్లో ప్లాస్టిక్ పేరుకుపోయి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు



తలెత్తి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రజలు మార్కెట్లు, దుకాణాలకు వెళ్లే సమయంలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్ బ్యాగులు, జూట్ బ్యాగులు, ఇతర పునర్వినియోగ సంచులను వినియోగించాలని సూచించారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ప్లాస్టిక్ రహిత అలియాబాద్‌ను నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు.

# ఫార్మా వ్యర్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎంపీ ఈటల రాజేందర్

కొల్తూర్ చెరువులో వందలాది చేపలు మృతి

**మేడ్చల్ ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):-** మూడు చింతల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూర్ గ్రామ చెరువులో వందలాది చేపలు మృతి చెందిన ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. చెరువును సందర్శించి చేపల మృతికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల్లోకి చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలు తప్పనిసరిగా ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని రసాయన వ్యర్థాలతో కూడిన కలుషిత నీరు బయటకు రాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఈటల రాజేందర్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై చర్యలు తీసుకోకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, పర్యావరణ పరిరక్షణకు ఎన్నో నిబంధనలు ఉన్నప్పటికీ రసాయన వ్యర్థాలను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఫార్మా కంపెనీల యాజమాన్యాలు బోర్లు వేసి రసాయన వ్యర్థాలను భూమిలోకి పంపుతున్నారని, మరికొన్ని చోట్ల డ్రైనేజీల్లోకి వదులుతున్నారని ఆరోపించారు. ఈ కాలుష్యం కారణంగా చెరువుల్లోని చేపలతో పాటు వాటిని తినే కొంగలు, ఇతర పక్షులు కూడా మృత్యువాత పడుతున్నాయని, కలుషిత నీరు తాగి



పశువులు సైతం చనిపోతున్నాయని తెలిపారు. కొల్తూర్ చెరువులో జీనోమ్ వ్యాలీ నుంచి వచ్చిన రసాయన వ్యర్థాల కారణంగా సుమారు రూ.15 లక్షల విలువైన చేపపిల్లలు మృతి చెందాయని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. చేపలు పెరిగి ఉంటే సుమారు కోటి రూపాయల వరకు ఆదాయం వచ్చేదని వారు తెలిపారు. చేపల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 250 కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీల వల్ల ఉపాధి లభిస్తుందని భావిస్తే, వాటి కాలుష్యం కారణంగా తమ ప్రాణాలకే ముప్పు ఏర్పడుతోందని వారు ఎంపీకి వివరించారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి ఫిర్యాదు చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ప్రజల జీవనోపాధి, పర్యావరణం, ఆరోగ్యాన్ని కాపాడేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

భారీగా తరలి వచ్చిన మహిళలు



**రేగొండ అగస్ట్ 21 పీపుల్స్ డైరీ..** ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ సన్నిధిలో శుక్రవారం వరలక్ష్మి దేవి నామస్మరణతో మార్మోగింది. కోటంచ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఆలయ మండపంలో ప్రధాన అర్చకులు తూపురాని శ్రీనివాసచార్యులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారిని, మరో వేదికపై వరలక్ష్మి దేవిని కొలువుదీర్చి గణపతిపూజ, పుణ్యాహవచనం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు. అనంతరం పండితులు వరలక్ష్మిదేవి వ్రతకథను చదివి వినిపించారు. ఈ సామూహిక వరలక్ష్మి శ్రావణ శుక్రవార వ్రతాలకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి రాగిరూపు, స్వామివారి గోధుమరవ్వ ప్రసాదం, పూజా సామగ్రిని అందజేసి ప్రత్యేకదర్శనం,తీర్థప్రాసదాం అందించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను గజవహనం పై గ్రామ పురవీదుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఇఓ బిళ్ళ శ్రీనివాస్, అర్చకులు బుచ్చమ చార్యులు, ఆలయ సిబ్బంది శ్రవణ్, రవి, సుధాకర్, సుదర్శన్, గ్రామస్తులు పాల్గొన్నారు..

# వానలు కురవాలని పాండవుల గుట్టల్లో పూజలు

వరద పాశం వండి మొక్కులు చెల్లించిన ప్రజలు..



**రేగొండ, ఆగస్టు 21 పీపుల్స్ డైరీ :** వానలు సమృద్ధిగా కురవాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామస్తులు శుక్రవారం పాండవుల గుట్టల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు మహిళలు, గ్రామస్తులు పాండవుల గుట్టకు తరలివెళ్లారు. గుట్టపై ఉన్న పాండవుల గుహలో బోనం వరద పాశం వండి పూజలు చేశారు. అనంతరం వరుణదేవుడు కరుణించాలని కోరుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు..

# టెన్త్ డిగ్రీ మోమొలు పోగొట్టుకున్న యువకుడు

**సైదాపూర్ ఆగస్టు 21 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన లక్కర్సు అశోక్ కుమార్ గత నెలలో పెర్కపల్లి నుండి ద్విచక్ర వాహనంపై సైదాపూర్ కు వస్తుండగా మార్గమధ్యలో తనకు సంబంధించిన పదవ తరగతి, డిగ్రీ మోమొలు పోవడంతో అవాక్కయ్యారు.పదవ తరగతి మెమొ, మరియు డిగ్రీ మెమొలు ఎవరికైనా దొరికితే తిరిగి ఇవ్వాల్సిందిగా యువకుడు విజ్ఞప్తి చేశాడు. మండలంలోని ఎవరికైనా తన చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కనిపిస్తే 8096773492 ఫోన్ చేసి ఇవ్వగలరని కోరారు.

# బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 21 :** హుస్నాబాద్ పట్టణంలోని ఆరో వార్డులో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హుస్నాబాద్‌లోని సమత ఆసుపత్రికి చెందిన డాక్టర్ సమత, వైద్య బృందం శిబిరంలో పాల్గొని వార్డు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు ఈ వైద్య శిబిరాన్ని 6వ వార్డు కౌన్సిలర్ భూక్య సంపత్ నాయక్ హాజరై ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్ సమత, వైద్య బృందాన్ని అభినందించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సమన్వయకర్తలు జ్యోతి, నిర్మల, శ్రీమతి, గ్రూప్ సభ్యులు డి. లక్ష్మి, పి.లత, పి.వసంత, వనజ, జి.లక్ష్మి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**కోహెడ ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం బస్వాపూర్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కన్నపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి నంగునూరు మండలం బద్దిపడగలో బంధువుల వద్దకు వచ్చి తెల్లవారుజామున బైక్ పై తిరుగు ప్రయాణ మయ్యాడు. బస్వాపూర్ వద్ద హైవేపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో అతడికి బలమైన గాయాలయ్యా యి. స్థానికులు గమనించి వెంటనే సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.



# నేలరాలిన ఎర్రమందారం కామ్రేడ్ బత్తిని సత్తన్న

**ఆళ్ళపల్లి ఆగస్టు 21(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ బత్తిని సత్యన్న గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఆగస్టు 20రాత్రి11.30 గంటలకు మరణించారు. శుక్రవారం కామ్రేడ్ బత్తిని సత్యన్న భౌతిక కాయం పై సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో వారు మాట్లాడారు. నిత్యం ప్రజల కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం సత్యన్న అలుపెరగని కృషి చేశారని అన్నారు. ఎంతో క్రమశిక్షణగా పట్టుదలగా తుది శ్వాస విడిచే వరకు విప్లవోద్యమంలో పనిచేశారని అన్నారు. ఆయన మరణం న్యూ డెమోక్రసీ పార్టీకి తీరని



లోటు అని అన్నారు. కామ్రేడ్ సత్యన్న ఆశయాల సాధన కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ సత్యన్న మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సిపిఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ కామ్రేడ్ బత్తిని సత్యన్న మరణం ఆళ్లపల్లి మండలంలో కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు అన్నారు. ముందుగా కామ్రేడ్ సత్యన్నను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం,కాచనపల్లి సర్పంచ్ జరుపుల కిషన్, న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు గౌని నాగేశ్వరరావు,జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, డి.ప్రసాద్,పూనెం రంగయ్య,ఎం.డి. రాసుద్దీన్, మెస్సు గోపాల్,కొమరం సత్యనారాయణ, అటికం శేఖర్,హర్జ, పొడుగు నరసింహారావు,ఎట్టి నరసింహారావు, యాసారపు వెంకన్న,పర్శిక రవి,గొగ్గెల గాదే రాజు,గొగ్గెల బొజ్జన్న,పూనెం లక్ష్మణ్,పూనెం మంగ, రాంబాబు, బుచ్చన్న, యనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్న తదితరులు నివాళులర్పించారు.

# కలం యోధులను కదిలిస్తే పాలక పీటాలు కదులుతాయి

**హుజూరాబాద్, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):** సమాజ హితం కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం కలమెత్తే జర్నలిస్టుల న్యాయమైన హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని బీజేపీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కలం యోధులు తిరుగుబాటు చేస్తే గతంలో ఎందరో పాలకుల సింహాసనాలు కుప్పకూలిన చరిత్ర ఉందని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన 52 మంది జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టాలను ప్రస్తుత పాలకులు అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బేషరతుగా, తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.

### అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు జర్నలిస్టుల పోరాటానికి దన్నుగా నిలుస్తుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం గూడూరు స్వామిరెడ్డిని పావుగా వాడుకుంటూ జర్నలిస్టులను రోడ్డున పడేసేలా కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తు చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే జర్నలిస్టులు తలుచుకుంటే ముఖ్యమంత్రుల పీఠాలే కదిలిపోయాయని, అలాంటిది స్వామిరెడ్డి వంటి వ్యక్తులు లెక్కే కాదని గాటుగా హెచ్చరించారు. కలం పట్టే చేతులే అవసరమైతే ప్రజా పోరాటాల ఆయుధాలుగా మారుతాయని స్పష్టం చేశారు.

### కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి సమస్య

హుజూరాబాద్ చైతన్యవంతమైన గడ్డ అని, జర్నలిస్టుల ఉద్యమం ప్రస్తుతం శాంతియుతంగా సాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని త్వరలోనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, ఆయనను దీక్షా శిబిరానికి తీసుకువచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు బీజేపీ శ్రేణులు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ పట్టణ నాయకులు పోతుల సంజు, గెంగిశెట్టి రాజు, రావుల




వేణు, తిప్పబత్తిని రాజు, గెంగిశెట్టి ప్రభాకర్, సంజీవరెడ్డి, వెంకన్న, గంట సంపత్, కొలిపాక శ్రీనివాస్, ఎర్ర శ్రావణ్, ఇల్లందుల ప్రణీత్, ఓడ్నాల విజయ్, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, మదిరాజు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సంమయ్యతో పాటు పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు, హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన చైతన్య గీతాలు పలువురిని ఆలోచింపజేశాయి.

# గొర్రెల పెంపకం దారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- **జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్**

**చిగురుమామిడి,ఆగస్టు21 (పీపుల్స్ డైరీ) :** మండలం ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల గ్రామల సహకార సంఘం మండల అధ్యక్షుల సమావేశం జిల్లా యూనియన్ డైరెక్టర్ ముక్కెర సదానందం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ యాదవ కురుమలైన గొర్రెల కాపరుల కుటుంబాలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. జిల్లా యూనియన్ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత మండలాల వారిగా గొర్ల కాపరుల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటన చేపట్టినట్లు తెలిపారు. తన దృష్టికి తీసుకువచ్చిన మండల పరిధిలోని సహకార సంఘాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సంబదిత మంత్రి వాకిటి శ్రీహరి లతో మాట్లాడి సంఘల అభివృద్ధి కి కృషి చేస్తానని గతంలో గొర్ల కాపరుల కు సంబందించి నట్టల నివారణ మందులు మంత్రి పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి లతో మాట్లాడి ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే రానున్న రోజుల్లో జిల్లా సహకార సంఘాల ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్ లు అగిత రవిందర్, కాల్వ సురేష్ యాదవ్, చౌటపల్లి రంజిత్ యాదవ్, జిల్లేల్ల పర్శరాములు యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, బండి మల్లయ్య యాదవ్ , సందవేణి ప్రసాద్ యాదవ్, కత్తల రమేష్ యాదవ్ అలాగే స్థానిక గొల్ల కురుమ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం యాదవ్ ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య యాదవ్ కురుమ, డైరెక్టర్లు కాశవేణఓదెలు ,చౌదరి మనోజ్ కుమార్, కాశవేణ రాజు, పోతన వేణి అనిల్,ముక్కెర మహేశ్వరి చౌదరి లావణ్య లు పాల్గొన్నారు లంబాడి పల్లె సంపత్ యాదవ్ ముల్కనూర్ మరి రాజా యాదవ్ నవపేట్ నరసన్న యాదవ్ కొండాపూర్ కొండయ్య యాదవ్ రామంజి సంపత్ యాదవ్ ఇందుర్తి బైరెడ్డిపల్లి అనిల్ యాదవ్ సీతారాంపూర్ శ్రీనివాస్ యాదవ్ రేకొండ రవి కురుమ మిగతా గ్రామ శాఖ అధ్యక్షులు అందరూ కులస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వృద్ధాప్యంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి




**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి- సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఏ. ప్రదీప్ జిల్లా కోర్టులోని, న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ "వయోవృద్ధుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు న్యాయ వ్యవస్థ కట్టుబడి ఉంది అని తెలిపారు. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వయోవృద్ధులు తమ మలిసంధ్యలో సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే హక్కును కలిగి ఉన్నారనీ గుర్తు చేశారు. బిపి, షుగర్ వంటి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలి అని సూచించారు. "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం-2007" ద్వారా వయోవృద్ధులకు పూర్తిస్థాయి చట్టబద్ధ రక్షణ లభిస్తుందని తెలిపారు. పిల్లలు లేదా వారసులు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఈ చట్టం ద్వారా న్యాయం పొందవచ్చని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాలతో బాధపడుతున్న వయోవృద్ధులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, ఉచిత న్యాయవాది సేవలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. న్యాయ సహాయం కోసం వయోవృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం లేదా చట్టపరమైన సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు ప్రత్యేక సేవలను అందిస్తున్న వారిని అభినందించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి పి.ఎస్.ఫణి కుమార్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కోన్.మల్లారెడ్డి, లా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి.శ్రీనివాస రావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కన్నతల్లి వృద్ధాశ్రమం, ఆనంద ఆశ్రమం, సాయి వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు సుమారు 60 మంది వృద్ధులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ కమాండెంట్‌కు సిఎసఆర్ ఫండ్ చెక్కు అందజేత

**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** 2026 సామాజిక బాధ్యతలో భాగంగా బెటాలియన్ సిబ్బంది సంక్షేమం, వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ కొరకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉన్నతాధికారులు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎసఆర్) నిధుల క్రింద 4లక్షల చెక్కును 4వ బెటాలియన్ కమాండెంట్‌కు, 5వ బెటాలియన్ ఇంచార్జి కమాండెంట్ సీతారాంకు సంయుక్తంగా అధికారికంగా అందజేశారు. శుక్రవారం బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజినల్ మేనేజర్(వరంగల్ ) రిషికేష్ రంజన్ కుమార్, కె.ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్(మామునూర్), మల్లికార్జున్, సీనియర్ మేనేజర్, సునీల్ కుమార్ దాస్, పీఏ టు ఎసఆరఎం మహమ్మద్ ఖాసీం , మెసెంజర్ (మామునూర్) బ్యాంకు అధికారులు కలిసి ఈ చెక్కును 4వ బెటాలియన్ కమాండెంట్, 5వ బెటాలియన్ ఇంచార్జి కమాండెంట్ సీతారాంకు బహూకరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి, బెటాలియన్ పరిధిలోని మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పోలీస్ విభాగానికి మద్దతుగా నిలిచిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్



అసిస్టెంట్ కమాండెంట్ జె.రాజేందర్ ఆరఐలు విజయ్, కార్తీక్,వెంకటేశ్వర్లు, సాయి బాబు మరియు ఆరఎసఐలు సురేందర్,శ్రీకాంత్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కండ్లకోయలో గుర్తుతెలియని మహిళ మృతదేహం



**మేడ్చల్ ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):-** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలో కండ్లకోయ ప్రాంతంలో సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. మృతురాలి వివరాలు, గుర్తింపు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే లేదా ఆమెకు సంబంధించిన వివరాలు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు: సర్పంచ్ భాగ్యలక్ష్మీ-క్రాంతి కుమార్



**సైదాపూర్ ఆగస్టు 21 ( పీపుల్స్ డైరీ) :** పేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని ఎక్లాస్‌పూర్ సర్పంచ్ మేకల భాగ్యలక్ష్మీ-క్రాంతి కుమార్ అన్నారు. గ్రామంలో ఎంపిక చేసిన ఆరుగురు లబ్ధిదారులకు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ పత్రాలను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా పక్కా గృహాలు అందుతాయని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడవేణి కార్తీక్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ చోటేమియా, గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, నాయకులు ఎండీ దస్తగిరి, చల్లూరి రవీందర్, కొంకట సురేష్, తంగెళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి రైతు మృతి

**రేగొండ ఆగస్టు 21 పీపుల్స్ డైరీ :** రేగొండ : మండలంలోని రంగయ్య పల్లి గ్రామంలో పురుగుల మందు తాగి వేక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రేగొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన కొటాం మల్లయ్య అనే రైతు గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడున్నాడు. కాగా శుక్రవారం తన వ్యవసాయ బావి వద్ద పత్తి చేనులో పురుల మందు పిచికారీ చేస్తున్న క్రమంలో మల్లయ్య కు విపరీతమైనా కడుపు నొప్పి లేవడం తో భరించలేక జీవితం పై విరక్తి చెంది తన వద్ద ఉన్న పురుగుల మందు సేవించాడు. ఒక్కసారి గా పంట చేనులు పడిపోయి కొట్టుకుంటండగా గమనించిన మల్లయ్య భార్య సరోజన చుట్టుపక్కల చేనులో ఉన్న వెక్తులను పిలిచి వారి సహాయంతో 108 ద్వారా పరకాల ప్రభుత్వ దవాఖానకు తరించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి డాక్టర్లు వరంగల్ యంజియమ్ తరలించారు. అక్కడ మెరుగైన చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందడని తెలిపారు. మృతుని భార్య సరోజన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు..

# పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శిబిరం

### మల్లారంలో ఉచిత పశు వైద్య, గర్భకోశ లబ్ది శిబిరం



**భీమదేవరపల్లి, ఆగస్టు 21, (పీపుల్స్ డైరీ ) :** మండలంలోని మల్లారం గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న -- పల్లె పల్లెకు ప్రజాపాలన" కార్యక్రమంలో భాగంగా ఉచిత పశు వైద్య మరియు గర్భకోశ లబ్ధి శిబిరం నిర్వహించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువుల ఆరోగ్య పరిస్థితి, సంతానోత్పత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించి అవసరమైన వైద్య సేవలు అందించారు. పశుపోషకులకు పశువుల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడి సత్యప్రసాద్, ఏడి రఘుబాబు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రోజారాణి, డాక్టర్ నవత, డాక్టర్ మాళవిక, సిబ్బంది సుధీర్, రవళి, రవి, రాజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ను పరామర్శించిన రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం ప్రతినిధులు

**చిగురుమామిడి,ఆగస్ట్21 (పీపుల్స్ డైరీ) :** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ ఉపసర్పంచ్ చింతపూల అనిల్‌ను శుక్రవారం రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పరామర్శించారు. రాష్ట్రంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది ఉపసర్పంచులతో కలిసి ఆయన ఇందుర్తికి వచ్చారు. ఈ సందర్భంగా బొట్ల కార్తీక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు ప్రశ్నిస్తున్న ఉపసర్పంచ్‌ను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పంచాయతీ సిబ్బంది జీతాల బిల్లులకు ఇతర బిల్లులను ముడిపెట్టి, ముందుగా అన్ని బిల్లులపై సంతకాలు చేసిన తర్వాతే జీతాల బిల్లులపై సంతకం చేయాలని కార్యదర్శి స్వర్ణలత ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఉపసర్పంచ్ సిబ్బంది జీతాలపై సంతకాలు చేయడం లేదంటూ ఎంపీడీవో కార్యాలయం, ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. ఈ వ్యవహారంపై కరీంనగర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వెంటనే స్పందించి, కార్యదర్శి స్వర్ణలతపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దూస కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగోని నవీన్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని విజయ్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్, వివిధ మండలాల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, ఇందుర్తి వార్డు సభ్యులు తిరుపతి, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

- **14వ వార్డులో కార్యక్రమం.. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **చిన్నారుల పౌష్టికాహారంతో పాటు విద్యా అవసరాలకు ప్రభుత్వం ప్రాధాన్యం**



**కోరుట్ల :** అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం, అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి చిన్నారులకు ఉచితంగా యూనిఫాంలను అందజేయడం అభినందనీయమన్నారు. కోరుట్ల పట్టణంలోని 14వ వార్డు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో కలిసి కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ఉచిత యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తోం దన్నారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం అందించడంతో పాటు ఉచితంగా యూనిఫాంలను కూడా పంపిణీ చేస్తోందని తెలిపారు. పభుత్వం కల్పి స్తున్న ఈ సదుపా యాలను చిన్నారులు, వారి తల్లిదం డ్రులు సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పోషణలో కీల కపాత్ర పోషిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. చిన్నారులకు అవసరమైన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, తల్లిదండ్రులు వారిని క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. యూనిఫాంలు అందుకోవడంతో చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.

# వర్షం పడితే మట్టి చెరువుగా మారుతున్న ప్రధాన రహదారి

- **ఎకిన్‌పూర్‌లో..ఇది రోడ్డా..? బురద మడుగా.!?**
- **పాలకులు, అధికారులు మారుతున్నా ప్రజల కష్టాలు తీరడం లేదని బీజేపీ నేత ఎర్ర రాజేందర్ ఆవేదన**



**కోరుట్ల :** కోరుట్ల మున్సిపాలిటీ 6వ వార్డు ఎకిన్‌పూర్‌లో ప్రధాన రహదారి దుస్థితిపై బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడిన ప్రతిసారీ రహదారి మట్టి చెరువుగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.

### గుంతల్లో నిలిచిపోతున్న వర్షపు నీరు

ఎకిన్‌పూర్ ప్రధాన రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడి ఉండటంతో వర్షపు నీరు వాటిలో నిలిచిపోతోందని రాజేందర్ తెలిపారు. దీంతో రహదారిపై నడిచే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారని చెప్పారు.

### అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లకు ఇబ్బందులు

రహదారి దుస్థితి కారణంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రంగా మారుతున్నప్పటికీ అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. పాలకులు, అధికారులు మారుతున్నా ఎకిన్‌పూర్ రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదని ఎర్ర రాజేందర్ అన్నారు. అభివృద్ధి మాటల్లో కాకుండా ప్రజలు ఉపయోగించే రహదారులపై కనిపించాలని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతులతో సమస్యను వాయిదా వేయకుండా నాణ్యమైన శాశ్వత రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

### డ్రైనేజీ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వెంటనే ఎకిన్‌పూర్ రహదారిని పరిశీలించి సమస్య తీవ్రతను గుర్తించాలని రాజేందర్ డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, వర్షపు నీరు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.'ప్రజల ప్రశ్న ఒక్కటే.. రోడ్డు ఎప్పుడు వేస్తారు.?' అని ఆయన ప్రశ్నించారు. ఎకిన్‌పూర్ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బోడుప్పల్ బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ

- **భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్**


**బోడుప్పల్:పీపుల్స్ డైరీ:** బోడుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ముక్కుపుడకను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న దంపతులు, కుటుంబ సభ్యులు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించగా, ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ మాట్లాడు తూ.. బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి, విశ్వాసంతో ముక్కుపుడకను సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మిత పృథ్వీ యాదవ్, రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, రాసాల నర్సింగ్ రావు యాదవ్, రాసాల బాల మల్లేష్ యాదవ్, రాసాల శ్రీశైలం యాదవ్, రాసాల సత్యనా రాయణ యాదవ్, రాసాల రమేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు



దేవరకొండ వీరాచారి, సామల జయేందర్ రెడ్డి, జనిగె బంగారు యాదవ్, జనిగె అంజనేయులు యాదవ్, కొండా రాంచందర్ యాదవ్, రాపోలు శంకరయ్య, మన్నె ప్రభాకర్ రెడ్డి, యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్, కొత్త కిరణ్ గౌడ్, శ్రీరాముల జ్ఞానేశ్వర్, పన్నాల జనార్ధన్ రెడ్డి తదితరులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో.. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

- **80 మంది మహిళలతో ప్రత్యేక పూజలు.. ముఖ్య అతిథిగా డాక్టర్ స్వీతీ అనూప్ రావు**
- **చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం**
- **సనాతన ధర్మ పరిరక్షణలో శిశు మందిరాలది కీలక పాత్ర : డాక్టర్ స్వీతీ అనూప్ రావు**



**కోరుట్ల :** భక్తిశ్రద్ధలు.. మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు.. మహిళల సామూహిక వరలక్ష్మీ వ్రతంతో కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కుటుంబ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ సుమారు 80 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజల్లో పాల్గొన్నారు.

### ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా సామగ్రితో హాజరై వరలక్ష్మీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పాఠశాల ప్రాంగణమంతా పూజా కార్యక్రమాలతో ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వరలక్ష్మీ వ్రతం భారతీయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వీతీ అనూప్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం భారతీయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని కోరుతూ మహిళలు వరలక్ష్మీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని పేర్కొన్నారు.

### చిన్నారులకు సంస్కృతి.. సంప్రదాయాలపై అవగాహన

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తిపై అవగాహన కల్పించడం శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రత్యేకతగా ఆమె పేర్కొన్నారు. విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో శిశు మందిరాలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో శిశు మందిరాలు ఎల్లప్పుడూ ముందువరుసలో ఉంటాయని తెలిపారు.



### 80 మంది మహిళలతో సామూహిక పూజ

వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో సుమారు 80 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ కుటుంబాల సంక్షేమం, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మికత, భక్తిభావంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి అధ్యక్షుడు డాక్టర్ వేముల రవికిరణ్, ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, సభ్యులు అందే శివప్రసాద్, సహ ఉపాధ్యాయులు జుంబర్తి శంకరయ్య, .అలాగే బీజేపీ కోరుట్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పూర్ణిమా చౌదరి, ప్రధాన కార్యదర్శి నీలి గాయత్రి, వనపర్తి రమ్య, కొత్త సరిత, పాఠశాల మాతాజీలు, ఆచార్యులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. మహిళల సామూహిక పూజలతో శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాంగణం సందడిగా, భక్తిశ్రద్ధలతో కూడిన ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది.

# 4వ బెటాలియన్ నూతన కమాండెంట్

### బాధ్యతలు స్వీకరించిన ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టిజిఎస్పీ ) 4వ బెటాలియన్ (మామునూరు, వరంగల్) నూతన కమాండెంట్‌గా ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బెటాలియన్ ప్రధాన కార్యాలయం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో బెటాలియన్ ప్రస్తుత కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి నుండి ఆయన బాధ్యతల స్వీకరణ పత్రాలపై సంతకం చేశారు. ఈ సందర్భంగా బెటాలియన్ ఉన్నతాధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. గతంలో గ్రేహౌండ్స్ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేసి, అత్యుత్తమ సేవలందించారు. ఈ సందర్భంగా నూతన కమాండెంట్ శ్రీ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో 4వ బెటాలియన్ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని, సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచుతామని స్పష్టం చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత అత్యంత కీలకమని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని సిబ్బందిని ఆదేశించారు. బెటాలియన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి, జవాన్ల సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్స్ కె.బాలయ్య, ఈ.వీరన్న, జె.రాజేందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ విజయ్, కార్తీక్, రాజిరెడ్డి,పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రాంప్రసాద్, ఆరఎసఐలు, మినిస్ట్రీయల్,యునిట్ మెడికల్ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చీర భరత్ కుమార్ కు మదర్ తెరిసా అవార్డు



**వరంగల్ ఆగస్టు 21 :** వరంగల్ నగరం 40 వ డివిజన్ లోని ఉరుసు ప్రాంతానికి చెందిన చీర భరత్ కుమార్ సామాజిక సేవలో మరియు జర్నలిజంలో ముందుంటూ ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారానికి తన కలంతో వార్త కథనాలతో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వ అధికారులు చేసే తప్పిదాలను ఎప్పటికప్పుడు వార్త కథనాలతో ఎండగడుతూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన ఈ శుభ సందర్భాన వారికి మదర్ తెరిసా, మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా అవార్డు ను ప్రకటించినప్పుడు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి సౌజన్యంతో సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవ సంబరాలు 2026 నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో గడ్డం సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.తేదీ22/08/2026 సాయంత్రం నాలుగు గంటలకు రాజశ్రీ గార్డెన్, శాంతినగర్, వరంగల్ లో ఈ అవార్డును ఇస్తున్నట్లు తెలిపారు.

# వాసవి ఆలయంలో.. భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు.!



**మెట్ పల్లి :** వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని వాసవి దేవాలయం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి, కుటుంబ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పూజా సామగ్రి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. సామూహిక కుంకుమ పూజలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ అమ్మవారిని కొలిచి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు హాజరయ్యారు. వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజలతో వాసవి దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, చిటిమెల్లి శ్రీనివాస్, చింత లవకుమార్, కట్కం నరేష్, చీలమంతుల శివ, నరేందుల రవి, రాగల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రఘును మర్యాదపూర్వకంగా కలిసిన మైనంపల్లి హన్మంతరావు



**మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గురువారం వచ్చిన మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు మార్గమధ్యలో డాక్టర్ రఘును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
శనివారం, 22 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 161




# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.

# నటి షావుకారు జానకి మృతి

## వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత.. షావుకారు సినిమాతో పేరు స్థిరం




తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.






# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.




# పాలిటెక్నిక్ జీఓను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి!

## పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

**మట్టెవాడ, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):** పిడిఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శక్తిలో పాలిటెక్నిక్ కళాశాలను విలీనం చేయొద్దని శుక్రవారం ఐటిఐ కాలేజ్ నుండి ములుగు రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి జంక్షన్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను శక్తిలో విలీనం చేయడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన పాలిటెక్నిక్ జీవో నెం.97ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విద్యను కలపడం ద్వారా ప్రభుత్వ గవర్నమెంటుతో నడుస్తున్నందున విద్యార్థి తల్లిదండ్రులు అధిక ఫీజు భారానికి గురవుతారని అంతేకా కుండా పాలిటెక్నిక్ విద్యార్థులను నైపుణ్య నేర్చుకునే విద్యార్థులుగా కాకుండా టాటా,మహేంద్ర, టయోటా, అశోక్ లేలాండ్ లాంటి కార్పొరేట్ మాన్ ఫ్యాక్టరింగ్ చేసే కంపెనీలకు కార్మికులను తయారు చేసే ట్రేనర్స్ గా తీర్చిదిద్దడం బాధాకరమైన విషయమని, అంతేకాకుండా వీరి ఉన్నత చదువులపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల తొత్తులుగా మారకుండా విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుపై దృష్టి పెట్టి దేశాన్ని అభివృద్ధి చెందే విధంగా విద్యను బోధించాలని కోరారు. తక్షణమే పాలిటెక్నిక్ విద్యను శక్తిలో కలిపే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుపోతే పిడిఎస్.యూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్.యూ జిల్లా కమిటీ సభ్యులు వంగేటి మోహన్, ఫర్హాన్, నాయకులు మహేందర్, అఖిల్ సురేష్, లక్ష్మణ్, స్వరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సంక్షేమమే మా లక్ష్యం!

## డి.ఎల్.ఎస్.ఎ ఇంచార్జ్ సెక్రెటరీ, జడ్జి రామలింగం

**మట్టెవాడ, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):** ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా పరిషత్తు కార్యాలయం లోని వృద్ధుల డే కేర్ సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఎల్.ఎస్.ఏ. సెక్రెటరీ రామలింగం, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితారెడ్డి, డి.డబ్ల్యూఓ విశ్వజ పాల్గొన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమమే తమ లక్ష్యమని అలాగే ట్రిబ్యునల్ బెంచ్ వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వివిధ వృద్ధాశ్రమాలలో ఉన్న వారు తమకు ఎవరూ లేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వృద్ధులకు చేయూతనివ్వడానికి అందరం ఉన్నామని అన్నారు. నేటికాలంలో వయోవృద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్పలేని సమస్యగా రూపుదాల్చిందని ఆవేదన వెలిబుచ్చారు. వయో వృద్ధుల పట్ల సానుభూతితో కాకుండా సానుభూతితో చర్యలు అందించాలని కోరారు. వేధింపులకు గురైన వయో వృద్ధులు తగు సలహా పునరావాసం నిమిత్తం 14567 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించాలని కోరారు. పిల్లలకు ఆస్తి తమ తదనం తరమే ఇవ్వాలని, ముందుగా ఇవ్వడం ద్వారా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బాధ్యత కచ్చితంగా పిల్లలదేనని తల్లిదండ్రులను ఇబ్బంది పెడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని అతిధులు అన్నారు. అనంతరం వయో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్, దామోదర్, దేవాచారి, శ్రీనివాస్ రావు, డాక్టర్ ఉష, ఉమ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# గౌడుల సమస్యల సాధనకు నేడు చలో వరంగల్

## గీత కార్మికుల సమస్యలు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర కమిటీ సమావేశం



**నర్సంపేట, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** గౌడ సమాజం ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారం, గీత కార్మికుల సంక్షేమం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు గౌడ జన హక్కుల పోరాట సమితి--మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఈ నెల 23న ఆదివారం నిర్వహించనున్నట్లు మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.నర్సంపేట పట్టణంలో శుక్రవారం జరిగిన మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్‌లో గల వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రాష్ట్రంలోని జాతీయ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

### గీత కార్మికుల సమస్యలపై చర్చ

గౌడ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సుల పునరుద్ధరణ, టీసీఎస్, టిఫ్ట్ లైసెన్సుల మంజూరు, ఉపాధి, భద్రత, సంక్షేమం, పెన్షన్లు, నీరా పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం గౌడ సమాజానికి ఇచ్చిన హామీల అమలు, వాటి పురోగతి, తదుపరి కార్యాచరణపై కూడా చర్చిస్తామన్నారు. మోకుదెబ్బ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంతో పాటు జిల్లాల వారీగా సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేసేందుకు సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, నీరా పరిశ్రమ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకట్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం విజయవంతం



**మట్టెవాడ, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ):** వరంగల్ రామన్నపేటలోని ఆర్యవైశ్య సత్రంలో ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గట్టు మహేష్ బాబు, గంపా అమర్ నాథ్, పడిశాల నాగరాజు, వాసవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు మాదారపు రాజేశ్వర్ రావు, గందె గోవింద రాజులు, తొనుపునూరి అశోక్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకర ఆసుపత్రి హైద్రాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతమైంది. డాక్టర్ అఖిల్ దాడి స్వయంగా హాజరై రోగులను పరీక్షించి తగు సలహాలు, సూచనలు అందచేశారు. వారితో పాటు డాక్టర్ శివకుమార్ కోటా, డాక్టర్ అన్వేష్ గౌడ్ శిబిరంలో పాల్గొన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేశారు. ఈ క్యాంపులో 300 మంది రోగులకు ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించి వారికి వైద్యుల సలహాలు, సూచనలు, ఉచితంగా మందులు కూడా అందచేసినట్లు గట్టు మహేష్ బాబు తెలిపారు. హాజరైన రోగులు ఈరోజును ఎంతో విశేషంగా భావిస్తూ ఇంత మంచి సామాజిక సేవను ఏర్పాటు చేయడం పట్ల సంతృప్తి పొందుతూ నిర్వాహకులు అందరికి ధన్యవాదములు తెలిపారు. డాక్టర్ అఖిల్ దాడి, వారి బృందాన్ని నిర్వాహకులు గట్టు మహేష్ బాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంపా అమర్ నాథ్, పడిశాల నాగరాజు, మాదారపు రాజేశ్వర్‌రావు, గందె గోవిందరాజులు, దివ్వెల పూర్ణచందర్, పెద్ది ప్రభాకర్, టి.అశోక్, రమేష్, వెంకన్న, రాజన్న, విరాట్ పాల్గొన్నారు.

# దొంగతనం చేసి ఇంటికి నిప్పు

## నిందితున్ని అరెస్టు చేసిన ఆత్మకూర్ పోలీసులు



**ఆత్మకూర్, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఇంట్లో చోరీకి పాల్పడి, నేరాన్ని దాచేందుకు ఇంటికి నిప్పు పెట్టిన నిందితుడిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి రూ.2.42 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు, మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సిఐ సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 21న అక్కంపేట గ్రామంలోని సమ్మక్క ఆర్చ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడని, అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకుని విచారించగా పెద్దాపూర్‌కు చెందిన నాగనబోయిన శివరాజ్ (22)గా గుర్తించినట్లు తెలిపారు. విచారణలో కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం మద్యం, జల్సాలు, ఇతర ఖర్చులకు సరిపోక సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. గతంలోనూ 2025లో పెద్దాపూర్‌లో ఓ ఇంట్లో చోరీ చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 18న రాత్రి పెద్దాపూర్‌లో తన పెద్దనాన్న నాగనబోయిన రవి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన శివరాజ్.. తలుపులను తొలగించి లోపలికి ప్రవేశించాడు. బీరువాలోని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, 42 తులాల వెండి ఆభరణాలు, రూ.20 వేల నగదును అపహరించినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.

### నేరాన్ని దాచేందుకు నిప్పు

దొంగతనంపై తనపై అనుమానం రాకుండా, అనుమానాన్ని మరో వ్యక్తిపై మళ్లించాలనే ఉద్దేశంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సంచికి నిప్పంటించి ఇంటికి నిప్పు పెట్టినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలకు చిక్కకుండా ఇంటి ముందు వైపు నుంచి బయటకు వచ్చి ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. దొంగిలించిన ఆభరణాలను విక్రయించేందుకు వరంగల్ వైపు వెళు తుండగా అక్కంపేట సమ్మక్క ఆర్చ్ వద్ద పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి రూ.1.80 లక్షల విలువైన సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.42 వేల విలువైన సుమారు 42 తులాల వెండి ఆభరణాలు, రూ.20 వేల నగదు, ఐకూ మొబైల్ ఫోన్, హోండా షైన్ మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం పరకాల కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్తమ తహసీల్దార్ జాలి సునీతకు సన్మానం



**మొగుళ్ళపల్లి, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** మండలం లోని మీసేవ నిర్వాహకులు శుక్రవారం మొగుళ్ళపల్లి తాహసిల్దార్ జాలి సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఉత్తమ తహసిల్దారుగా ఎంపికై ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతులమీదుగా జిల్లా ఉత్తమ తహసీల్దార్ గా ప్రశంసపత్రం అందుకున్న మొగుళ్ళపల్లి తాహసిల్దార్ జాలి సునీతకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. బజ్జూరి వీరన్న మాట్లాడుతూ. జిల్లా ఉత్తమ తాహసిల్దార్ గా సునిత రెడ్డికి, అరుదైన గౌరవం దక్కడం హర్షించదగ్గ విషయమని, ఉన్నత అధికారిగా ప్రజల మన్ననలతో పాటు పేరు ప్రఖ్యాతాలను, అవార్డులను సొంతం చేసుకోవాలని మీసేవ నిర్వాహకులు బజ్జూరి వీరన్న, బజ్జూరి వేణు ఆకాంక్షించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ఆత్మకూర్, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాజమ్మ(70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, 4వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్ల రాజమ్మ మరణంతో ఆమె కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందని ఆమె కుటుంబానికి ప్రజాసంఘాల తరపున అండగా ఉంటామని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో పేదలకు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు మాదాసు జితేందర్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి ఎర్రసూరయ్య, నాయకులు మైకు స్వామి,మాదాసి రాజశేఖర్, మాదాసి సురేష్, మృతురాలి కుటుంబ సభ్యులుమాదాసి కొమురమ్మ, మంద రమ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన నగరమే లక్ష్యం!

## పారిశుద్ధ్యంపై క్షేత్రస్థాయిలో కమిషనర్ వెంకన్న నిశిత పరిశీలన



**మట్టెవాడ, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, ఎంపిక చేసిన డివిజన్లను మోడల్ డివిజన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిష నర్ నగరంలోని పలు డివిజన్లలో ఆకస్మికంగా క్షేత్రస్థాయి పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించి, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు, ఇంటింటి చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల విభజన, రోడ్లు, ఖాళీ ప్రదేశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. 9వ డివిజన్‌ను పూర్తిస్థాయి మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ఇంటి వద్దనే వ్యర్థాల విభజనపై అవగాహన కల్పించి, ప్రజల్లో ప్రవర్తనా మార్పు తీసుకురా వాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు రెసిడెంట్స్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజా సంఘాలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డివిజన్ పరిధిలో అనవసరంగా ఏర్పాటు చేసిన బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్స్‌ను తొలగించి, ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లు, ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ప్రతిరోజూ పారిశుద్ధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ, డివిజన్‌ను నగరానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. 57వ డివిజన్‌లోని అశోక్‌నగర్ ప్రాంతాన్ని మోడల్ ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించా రు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిం చి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచిం చారు. అశోక్ నగర్‌లోని వైకుంఠ ధామాన్ని ఆధునిక వైకుంఠ ధామంగా అభివృద్ధి చేసి, దాని పరిశుభ్రత, నిర్వహణపై నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వైకుంఠధామం నిర్వహణ బాధ్యతను సంబం ధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమర్థవంతంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

### కొబ్బరి వ్యర్థాల రీసైక్లింగ్‌కు ప్రాధాన్యం

ప్రాసెసింగ్ యూనిట్లలో ఉత్పత్తి అవుతున్న కొబ్బరి వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించి, రీసైక్లింగ్ చేసే విధంగా అవసరమైన యంత్రాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ వెంకన్న సూచించారు. వ్యర్థాలను వనరులుగా మార్చే విధానంలో ఈ యూనిట్లను సుస్థిర ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని తెలిపారు.

### స్వచ్ఛ ఆటోల ద్వారా తడి--పొడి వ్యర్థాల సేకరణపై పరిశీలన

క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా కమిషనర్ స్వయంగా స్వచ్ఛ ఆటోలను పరిశీలించి, ఇంటింటి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ సమయంలోనే వ్యర్థాల విభజన జరిగేలా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

### ప్రతిరోజూ నివేదిక సమర్పించాలి

నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సీఎంహెచ్ఓ, శానిటరీ సూపరింటెండెంట్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వెంకన్న ఆదేశించా రు. ప్రతిరోజూ పారిశుద్ధ్య పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని, ఆ నివేదిక ఆధారంగా నిత్యం సమీక్ష నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి డివిజన్‌లో అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించాలని, సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, ఆదేశాల అమలు క్షేత్రస్థాయిలో కనిపించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిది ద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఇంటి స్థాయి నుంచే వ్యర్థాల విభజన, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులకు సూచిం చారు. కమిషనర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నరేంద్ర, ఇస్రం, శ్రీను తదితరులు ఉన్నారు.

# గణప సముద్రానికి దేవాదుల జలకళ!



## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేత

**గణపురం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని క్రికెట్ క్రీడాకారులకు శుక్రవారం టాటా వాటర్ ప్లాంట్ మియాపూర్ శ్రీధర్ క్రీడా సామాగ్రిని అందజేశారు. గ్రామంలో యువత క్రీడలపై మక్కువ చూపాలన్నారు. క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు హర్ష వర్ధన్, సురేందర్,ముజ్జు, రాకేష్, వాజిత్, నాగేందర్, సుజిత్, గణేష్, దిండు సాయి అభి,సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బూత్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



**గణపురం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** బూత్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి మండల ప్రభారీ శివరాత్రి వేణు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2వ దశ ప్రక్రియపై పార్టీ శ్రేణులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ప్రతి బూత్‌ను రాజకీయంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఓటరు నమోదు ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలను సరిగ్గా నింపని వారిని గుర్తించి, వారితో తిరిగి సరైన గుర్తింపు పత్రాలతో ఫారాలు పూర్తి చేయించి సబ్మిట్ చేయించే బాధ్యతను ప్రతి కార్యకర్త తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుప్పటి భద్రయ్య, రాష్ట్ర నాయకులు మంద మహేష్, బిజెపి సీనియర్ నాయకులు గొర్రె రవి, సోమ దామోదర్, మామిడి శెట్టి సాంబశివుడు, బొద్దుల మొగిలి, బుర్రి సురేష్, ఎన్నిల సమ్మయ్య, దుడపక సతీష్, జన్ను ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఇంజినీర్లకు నివాళి



**గణపురం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో 2020లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఇంజినీర్ల సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం కేటీపీపీ ఆవరణలో టీజీపీఈఏ, టీఎస్ఈఏఈఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. చీఫ్ ఇంజినీర్ శ్రీప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సహోద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిజిపిఈఏ, టీఎస్ఈఏఈఏ నాయకులు, ఇంజినీర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**గణపురం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో గణపురం గణప సముద్రం చెరువు ఆయకట్టు రైతుల్లో నెలకొన్న ఆందోళనకు తెరపడింది. నాట్లు వేయాలా? వద్దా? పంటలకు సాగునీరు అందుతుందా? లేదా? అన్న సందిగ్ధంలో ఉన్న రైతులకు దేవాదుల ప్రాజెక్టు నుంచి వస్తున్న నీరు భరోసా కల్పిస్తోంది. రామప్ప నుంచి బుద్ధారం, వంగపల్లి వాని చెరువులు నిండడంతో మత్తడి ద్వారా నీరు గణపసముద్రం చెరువులోకి చేరుతోంది. దీంతో చెరువులో నీటి మట్టం క్రమంగా పెరుగుతుండటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నాట్లు వేయాలా? వద్దా? అన్న సందిగ్ధానికి తెర**
**ఎమ్మెల్యే గండ్ర చొరవతో చెరువులోకి భారీగా నీరు**
**రామప్ప నుంచి బుద్ధారం, వంగపల్లి మీదుగా గణపసముద్రానికి జలధార**
**ఆయకట్టు రైతుల్లో తొలగిన ఆందోళన...**
**రెండు పంటలకు ఢోకా లేదంటున్న రైతులు**
**రైతుల్లో హర్షం...**
**కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు**



### తాగునీటి అవసరాలకూ ఇదే ఆధారం...

గణప సముద్రం చెరువు భూపాలపల్లి నియోజకవర్గానికి కీలకమైన నీటి వనరుగా ఉంది. ఈ చెరువు నుంచి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు తాగునీటిని తరలిస్తున్నారు. దీంతో వేసవితో పాటు వర్షాభావ పరిస్థితుల్లో చెరువులోని నీటి నిల్వలు తగ్గిపోవడంతో ఆయకట్టు పంటలకు సాగునీటి సమస్య తలెత్తింది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు మరింత ఆందోళనకు గురయ్యారు. పెట్టుబడులు పెట్టి నాట్లు వేసినా నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందేమోనని రైతులు ఆందోళన చెందారు.

### చీఫ్ ఇంజినీర్ దృష్టికి సమస్య..

అంతటితో ఆగకుండా హన్మకొండ జిల్లా చింతగట్టులోని చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలోనూ గణపసముద్రం చెరువు అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గాల శాసనసభ్యులు, నీటిపారుదల శాఖ అధికారులతో దేవాదుల ప్రాజెక్టు నీటి నిర్వహణ, నీటి వినియోగంపై చర్చించారు. గణపసముద్రం చెరువుకు నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతుల పంటలను కాపాడాలని అధికారులను కోరారు. చెరువులో నీటి నిల్వ ఉంటే భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు తాగునీటి సమస్య కూడా తలెత్తకుండా ఉంటుందని వివరించారు.

### రైతుల సమస్యపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి...

ఆయకట్టు రైతుల సమస్యను తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపసముద్రం చెరువును నింపడంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువులోకి దేవాదుల ప్రాజెక్టు నీటిని తీసుకురావాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సీతక్క, నీటిపారుదల శాఖ అధికారులతో ములుగులో సమావేశం నిర్వహించి గణపసముద్రం చెరువుకు నీటిని విడుదల చేయాలని కోరారు. రైతుల పరిస్థితిని వివరించి చెరువులో తగినంత నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### భారీగా చేరుతున్న దేవాదుల జలాలు...

ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం చెరువులను నింపేందుకు దేవాదుల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసింది. రామప్ప నుంచి బుద్ధారం, వంగపల్లి వాని చెరువులకు చేరిన నీరు అక్కడి నుంచి మత్తడి ద్వారా గణపసముద్రం చెరువులోకి ప్రవహిస్తోంది. ప్రస్తుతం భారీగా నీరు చెరువులోకి చేరుతుండటంతో నీటి నిల్వలు పెరుగుతున్నాయి. దీంతో ఇన్నాళ్లుగా సాగునీటి కోసం ఎదురు చూస్తున్న ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురించాయి.

### రెండు పంటలకు భరోసా...

గణపసముద్రం చెరువులో నీటి నిల్వలు పెరగడంతో వానాకాలం పంటలకు సాగునీటి ఇబ్బందులు ఉండవని రైతులు భావిస్తున్నారు. చెరువులో తగినంత నీరు నిల్వ ఉంటే వచ్చే యాసంగి పంటకు కూడా సాగునీటి కొరత ఉండదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేసే విషయంలో నెలకొన్న సందిగ్ధం తొలగడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు.

### రైతుల్లో హర్షం...

గణపసముద్రం చెరువుకు దేవాదుల నీటిని తీసుకురావడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటితో పాటు ఎనిమిది మండలాలకు తాగునీటి అవసరాలు తీరేలా చెరువులో నీటి నిల్వలు ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇదే విధంగా నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి చెరువులో నీటి నిల్వలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న నూనె మిల్లు సీజ్

**పంచాయతీ అధికారుల కఠిన చర్యలు**
**పంచాయతీ రాజ్ చట్టం కింద సీజింగ్**
**బీఎన్ఎస్ (దీచూ) చట్టం కింద కఠిన హెచ్చరిక**

**నల్లబెల్లి, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంలోని "నగేశ్ నూనె మిల్లు"లో ఇటీవల జరిగిన ఘోర ప్రమాదంపై గ్రామ పంచాయతీ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేకుండా, కనీస భద్రతా ఏర్పాట్లు పాటించకుండా అనధికారికంగా నడుపుతున్న ఈ నూనె మిల్లును శుక్రవారం (21-08-2026) తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి సమక్షంలో పంచాయతీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ మాట్లాడుతూ, గ్రామ పరిధిలో సరైన అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగించినా, ప్రజా భద్రతను విస్మరించి ప్రమాదకరంగా మిల్లులు నడిపినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రంగాపురం సరైన అనుమతులు లేకపోవడం, భద్రతా లోపాలపై సమాధానం చెప్పాలని



పంచాయ తీ కార్యాలయం నుండి ఈనెల 20న సదరు మిల్లు నిర్వాహకుడైన జక్కుల నగేశ్కు షోకాజ్ నోటీసు జారీ చేశారు.నోటీసు ఇచ్చిన 24 గంటల గడువులోగా ఎలాంటి సంతృప్తికర వివరణ ఇవ్వకపోవడంతో, ప్రజా భద్రత దృష్ట్యా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, అధికారులు పంచుల సమక్షంలో మిల్లు ప్రాంగణాన్ని సీజ్ చేశారు. సీలు చేసిన మిల్లు ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించినా, తాళాలు/సీలు విరగ్గొట్టినా లేదా యంత్రాలను తరలించే ప్రయత్నం చేసినా బిఎన్ఎస్ చట్టం ప్రకారం నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**చిట్యాల, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పటల్లోని జనరల్ వార్డు గైనకాలజీ వార్డు ల్యాబ్ తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. జనరల్ వార్డులో రోగులతో మాట్లాడారు. హాస్పటల్లో అందుతున్న వైద్య సేవల గురించి రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హాస్పిటల్లో అందుతున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అల్లాడి శ్రీకాంత్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తాసిల్దార్ వసంతరావు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత వేడుకలు

**మహిళలు లక్ష్మీదేవిని పూజించి సుఖసంతోషాల కోసం ప్రార్ధనలు**

**కేసముద్రం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** శ్రావణ మాసంలోని రెండవ శుక్రవారం సందర్భంగా మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రత వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. మహిళలు ఉదయాన్నే లేచి ఇళ్లను శుభ్రపరిచి, రంగు రంగుల ముగ్గులు వేసి, పూలతో ఇళ్లను అందంగా అలంకరించారు. అర్పణపల్లి లోని గంధసిరి యాకన్న - లావణ్య దంపతుల ఇంట్లో వరలక్ష్మి వ్రతాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవి విగ్రహానికి కొత్త చీర కట్టి, బంగారు ఆభరణాలతో అలంకరించారు. పసుపు, కుంకుమ, చందనం, పూలు, పండ్లు, తాంబూలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రత కథను శ్రద్ధగా విని, లక్ష్మీదేవిని స్తుతిస్తూ భజనలు చేశారు. కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కోసం దేవిని ప్రార్థించారు. ఈ పూజా ఈ కార్యక్రమంలో కళ్యాణి, మణెమ్మ, సృజన, అఖిల నవీన దివ్య తదితర మహిళలు పాల్గొన్నారు. వారంతా కలిసి దీపారాధన చేసి, లక్ష్మీ అష్టోత్తరం చదివారు. పూజ అనంతరం వచ్చిన ముత్తైదువులకు పసుపు,



కుంకుమ, తాంబూలం పంచి పెట్టారు.లావణ్య మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతాన్ని కుటుంబంతో కలిసి చేసుకుంటాం. అమ్మవారి దీవెనలతో ఇల్లు సుభిక్షంగా ఉంటుంది అని తెలిపారు. ఇంటిల్లిపాదీ భక్తి పారవశ్యంతో నిండిపోగా, చివరగా అందరికీ ప్రసాదాలు పంచారు.

## డిప్లొమా విద్యను సాంకేతిక బోర్డు పరిధిలోనే ఉంచాలి

**97వ ప్రభుత్వ ఉత్తర్వు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల భారీ ర్యాలీ, నిరసన**



**కేసముద్రం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** డిప్లొమా విద్యను శక్తి పథకంలో విలీనం చేసే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డిఎస్ఏ, ఎస్ఎఫ్ఐ, ఏబివిపి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేసముద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని జయశంకర్ సార్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను శక్తి పథకంలో కలుపుతూ, డిప్లొమా విద్యను రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు పరిధి నుండి యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకువస్తూ జారీ చేసిన 97వ ప్రభుత్వ ఉత్తర్వు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి జయశంకర్ సార్ చౌరస్తా వద్దకు చేరుకుంది. అక్కడ విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు.ఈ సందర్భంగా డిఎస్ఏ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ... ప్రజా-ప్రైవేటు భాగస్వామ్య పరిధిలో నిర్వహించే యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయంలోకి డిప్లొమా విద్యను తీసుకురావడం అంటే పాలిటెక్నిక్ విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేయడమేనని ఆరోపించారు. ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడిదారులకు పాలిటెక్నిక్ కళాశాలల ఆస్తులను దారాదత్తం చేయడమే దీని లక్ష్యమని, డిప్లొమా విద్యార్థులను ధ్రువపత్రం ఉన్న నైపుణ్య కార్మికులు గా తయారు చేసే కుట్రలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ.నూతన జాతీయ విద్యావిధానం-2020 లో భాగంగానే ఈ పాలిటెక్నిక్ విద్యను నైపుణ్య విశ్వవిద్యాలయంలో కలుపుతున్నారని అన్నారు. పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక బోర్డు పరిధి నుండి శక్తి పథకంలో కలపడం చాలా దుర్మార్గమని, డిప్లొమా విద్యార్థులకు శాపంగా మారిన 97వ ప్రభుత్వ ఉత్తర్వును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏబివిపి జిల్లా కన్వీనర్ ముఖేష్ మాట్లాడుతూ... విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యార్థుల గొంతు నులిమిన మహబూబాబాద్ పట్టణ సిఐ రఘుపతి రెడ్డిని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సింహాద్రి, డిప్లొమా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**మొగుళ్ళపల్లి, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఆలయాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్టుపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని గ్రామంలోని భక్తులందరూ ఆలయ వేద పండితులు, కలకుంట్ల రంగాచార్యులు, కార్తికా చార్యులు, దేవాలయ పూజారి తుమ్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో. ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో మహిళలు వ్రతాన్ని నిర్వహించుకుని వరలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదం, అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**గీసుకొండ, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ,శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం వేడుకలు అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి, భాగవతుల ఉమామహేశ్వర శర్మ, భాస్కరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామి వారి కృప అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం మహిళలు వ్రతం శ్లోకం ఆరాధించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకొని, ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్ను దివ్యభారతి, కమిటీ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శనివారం, 22 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 161




## గోదావరి జలాలను పరిశీలించిన కలెక్టర్

**ఏన్కూరు, ఆగస్ట్ 21 (పీపుల్స్ డైరీ):** మండల పరిధిలోని మేడేపల్లి సమీపంలో 52వ రెగ్యులేటర్ వద్ద గోదావరి జలాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ పరిశీలించారు. ఇన్ఫో వాటర్ రెగ్యులేషన్ గురించి ఇరిగేషన్ సిఈ వాసంతిని అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా గోదావరి జలాలను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులకు తగు సూచనలు చేశారు. జన్నారం దగ్గర నిమ్మ వాగును పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ బాబురావు, డిఈఈ లు కిషోర్, ఆనంద్, ఏఈఈ లు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

### ఆటో స్వాధీనం



**ఏన్కూరు, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాచారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలు దొంగతనం జరిగినట్లు 19వ తేదీన మధ్యాహ్నం అందిన ఫిర్యాదు మేరకు ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా 21.08.2026 న దొంగిలించిన ఇనుప చువ్వలను ఆటోలో తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను చింతల సాయి గణేష్ (22), బేతాలపాడు గ్రామం మరియు కిల్లి వెంకటేష్ (25), స్వగ్రామం ఇబ్రాహింబాదు, శ్రీకాకుళం జిల్లాగా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి దొంగిలించిన సుమారు 50 కిలోల ఇనుప చువ్వల ముక్కలు మరియు వాటిని తరలించేందుకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు నాచారం బ్రిడ్జి వద్ద ఇనుప చువ్వలను దొంగిలించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్ఐ సంధ్య తెలిపారు.

## గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి:

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. జిల్లాలోని వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పల్లిపాడు--ఏన్కూర్ మార్గంలో నిమ్మవాగు ద్వారా వైరా చెరువుకు ప్రవహిస్తున్న నీటిని, ఏన్కూర్ వద్ద సీతారామ కాలువ 18ఎల్ లింక్ (రాజీవ్ సాగర్) ద్వారా నాగార్జున సాగర్ కాలువకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఏన్కూరు ఎన్ఎస్‌పీ 52వ కిలోమీటర్ వద్ద ఉన్న రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ నీటి మట్టం, ప్రవాహం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా కాలువల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించారు. కల్లూరు మండలం పాయపూర్ వద్ద మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పుణ్యపురం మేజర్ కాలువ ద్వారా చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కల్లూరు--బత్తులపల్లి మార్గంలో ఎన్ఎస్‌పీ 21 వ ప్రధాన కెనాల్ ద్వారా కల్లూరు పెద్ద చెరువు కు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఎస్ఈ శ్రీకాంత్, వైరా ఈఈ బాబురావు, సత్తుపల్లి ఈఈ అర్జున్, డిఈ లు, ఏఇ లు తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# సర్‌పై పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి

## సర్-2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** సర్--2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సర్--2026పై ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు. ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రి--కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత--మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు. పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి





విషయాన్ని బీఎల్‌ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పేరు వ్యత్యాసాల కేసులకు ముందుగానే విచారణ తేదీలను నిర్ణయించి, నోటీసులు జారీ చేసే సమయంలోనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మిగిలిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేసే సమయంలో ఓటర్ల వద్ద 11 రకాల ధృవపత్రాల్లో ఏవైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంబంధిత ధృవ పత్రాలు లేని అర్హులైన ఓటర్లకు కుల ధృవ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కుల ధృవపత్రం కోసం ప్రత్యేక దరఖాస్తు నమూనా రూపొందించామని, ధృవపత్రాలు లేని ఓటర్లతో ఆ దరఖాస్తును పూర్తి చేయించి, కుల ధృవపత్రం జారీకి అవసరమైన అన్ని పత్రాలను సేకరించాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవ పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన ఆధారాలను సమర్పించేలా వారిని చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్‌కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్‌ఏలను భాగస్వాములను చేసి నోటీసులు, విచారణ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా వారి సహకారం తీసుకోవాలని అన్నారు. విచారణ తేదీని ఒకసారి మాత్రమే వాయిదా వేసే అవకాశం ఉంటుందని, ఓటరు విచారణకు హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించకపోతే తుది ఓటర్ల జాబితా నుంచి ఆ ఓటు తొలగిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్‌ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్‌ఓ సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.



## త్యాగమూర్తుల జ్ఞాపకంగా... విద్యార్థులకు చేయూత



**కరకగూడెం, ఆగష్టు 21,(పీపుల్స్ డైరీ) :** మండలంలోని గత సంవత్సరం స్వర్గస్తులైన స్వర్గీయ శ్రీ జాడి చొక్కయ్య, శ్రీమతి జాడి లక్ష్మి మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీరంగపురం గ్రామంలో ఘనంగా నివాళు లర్పించారు. వారి జ్ఞాపకార్థం కుమారులు ఏర్పాటు చేసిన "అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ శ్రీ జాడి మాధవరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 2025-2026విద్యా సంవత్సరంలో కరకగూడెం మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ పాఠశాల కరకగూడెం, జిల్లా పరిషత్ అనంతారం, చిరుమల్ల ఆశ్రమ బాలుర పాఠశాల, టీజీ ఆదర్శ పాఠశాలల్లో ఎస్ఎస్సి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10,000 నుండి రూ.2,000 వరకు నగదు బహుమతులు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించేందుకు జిల్లా పరిషత్ పాఠశాల కరకగూడెం, జిల్లా పరిషత్ పాఠశాల అనంతారం పాఠశాలలకు ఆర్.ఓ వాటర్ ప్లాంట్ కోసం రూ.15,000 చొప్పున విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బోర్డుకొంట వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ముడిమడుగుల శంకర్ తదితర ప్రముఖులు హాజరై త్యాగమూర్తుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మధ్యాహ్నం 1 గంటకు ఇష్ట బంటి కార్యక్రమం కూడా నిర్వహించారు. "మా అమ్మానాన్న ఆశయం మేరకు పేద విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనే" ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని జాడి మాధవరావు తెలిపా రు. "చనిపోయిన తర్వాత కూడా పేరు నిలిచేలా" సేవతో నిలిచిన జాడి కుటుంబానికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమ ఆహ్వాన సభ్యులు జాడి మురళి ధర్, జాడి నరసింహ రావు, జాడి దేవేంద్ర వర ప్రసాద్, జాడి కోటేశ్వర రావు, జాడి రామనాథం స్థానిక కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం

### చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** 22వ వార్డు సూపర్ బజార్ ఏరియా అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శివకిరణ్ మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో విద్యాభ్యాసానికి తొలి అడుగు అంగన్వాడి కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. చిన్న వయసు నుంచే విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని శివకిరణ్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అజ్మీర సక్కుబాయి, ఆశా వర్కర్ చెడుపాక కరుణ, స్థానిక నాయకురాలు కొల్లపురి ఝాన్సీ, మహిళలు పాల్గొన్నారు.

## ఇల్లందు మండల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

### విద్యుత్ వినియోగదారుల సదస్సులో సీపీఎం నేతల వినతి

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం నాయకులు విద్యుత్ అధికారులను కోరారు. శుక్రవారం ఇల్లందు విద్యుత్ శాఖ ఈఆర్‌ఓ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సేవా సదస్సులో సీపీఎం జిల్లా నాయకుడు ఎస్.ఏ. నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్, మన్యం మోహన్‌రావు తదితరులు పాల్గొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలోని దేవులపల్లి యాకయ్యనగర్‌లో గత ఎనిమిదేళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. 21 పిట్ తిలక్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లాల్‌మహ్మద్ ప్రాంతంలో ఉన్న సింగిల్ వైర్ విద్యుత్ సరఫరాను తొలగించి త్రీ ఫేజ్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుత ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో పెద్ద సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డుకు అవతల ఉన్న ఇళ్లకు విద్యుత్ సరఫరా కోసం ఎత్తైన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు, దూరంగా ఉన్న ఇళ్లకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల సమస్యలపై విద్యుత్ సంస్థ కొత్తగూడెం ఎస్ఈ స్పందించి, సంబంధిత సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సదస్సులో విద్యుత్ అధికారులు, పత్రికా ప్రతినిధులు, ప్రజలు, సీపీఎం నాయకులు గడ్డం వెంకన్న, వైకుంఠం, హసీనా తదితరులు పాల్గొన్నారు.



## చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్...

### రూ.2.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం: వైరా సిఐ

**ఖమ్మం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు ఇంటి చోరీ కేసులను తల్లాడ పోలీసులు ఛేదించారని, ఈ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వైరా సిఐ వెంకటప్రసాద్ తెలిపారు. రెండు ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న జంగాల స్వరూప్ కుమార్‌ఏ శాంతి స్వరూప్‌ఏ వినయ్ కుమార్, వయస్సు 41 సం,,ను శుక్రవారం ఉదయం తల్లాడ బస్ స్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. ఏప్రిల్ 11న గంగదేవిపాడు గ్రామానికి చెందిన సిలివేరు నరసింహారావు వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లగా, ఆయన భార్య కూలి పనికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారావు ఇంటి వాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని ఇనుప బీరువాను కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విదారించగా, గంగదేవిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు. అదేవిధంగా... తల్లాడ ఎస్సై ఎన్.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిందితుడి విచారణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు తల్లాడలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బంగారు ఉంగరాలను చోరీ చేసినట్లు వెల్లడించాడని తెలిపారు. అనంతరం ఆ బంగారు ఉంగరాలను గన్నవరం ప్రాంతంలోని నా.=. బంగారం దుకాణంలో విక్రయించినట్లు విచారణలో తెలిపారన్నారు.

### నిందితుడి నేర చరిత్ర

దర్యాప్తులో నిందితుడికి గతంలో కూడా పలు చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో ప్రమేయం




ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై నమోదైన పాత కేసుల వివరాలను సంబంధిత పోలీస్ రికార్డుల ద్వార పరిశీలించినట్లు, నిందితుడి ప్రమేయం ఉన్న ఇతర ఆస్తి నేరాలను కూడా గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను పంచుల సాక్షుల సమక్షంలో చట్టపరమైన విధానంలో స్వాదీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

### తల్లాడ పోలీసుల విజ్ఞప్తి

ప్రజలు ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా తగిన భాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో సొరుగువారికి సమాచారం ఇవ్వడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com